# నేను చచ్చాక:

★

స్వర్గానికి వెళ్తానా నరకానికి వెళ్తానా అని చాలా సందేహంగా వుండేది.

తీరా ఈ యుద్ధంలో చస్తే స్వర్గమూ కాకుండా నరకమూ కాకుండా త్రిశంకుస్వర్గానికి పోవాలేమోనే అన్న చింతకూడా లేకపోలేదు.

ఈ భయానికి తగ్గట్టుగానే వెనక్కి వెళ్తామనుకుంటున్న మా పటాలాలన్నీ ముందుకు వెళ్ళాలంటూ ఆజ్ఞలు వచ్చాయి.

సరిపోయింది—యుద్ధం — అందులోనూ యీ మెఱుపుతీగ యుద్ధంలో బ్రతికి వెనక్కి రావటం? చావు తప్పనూ తప్పదు. త్రిశంకుస్వర్గం అంతకన్నా తప్పదు. "యుద్ధంలో చచ్చినవాళ్లకి వీరస్వర్గం వుంటుంది కాదటయ్యా, నీకు త్రిశంకు స్వర్గప్రాప్తేం" అనచ్చు మీరంతా—కాని- ఇందులోనూ వుంది ఓ షరతు! ధర్మయుద్ధంలో చచ్చినవాళ్ళకే స్వర్గద్వారాలు తెరిచివుండేది. ప్రస్తుతంలో మేం చేసేది ధర్మయుద్ధం అని కొందరూ అధర్మయుద్ధం అని మరికొందరూ వాదిస్తూనే వున్నారు.

ఈ వాదనకు తీర్పువచ్చే సూచనేమీ కన్పించవు! భగవంతుడుకూడా ఈ విషయంలో ఏమీ నిర్ధారణ చేసినట్లు కన్పించదు అతగాడి వాలకం చూస్తే. దెబ్బమీద దెబ్బగా మా గోళ్ళూడగొట్టి రాజ్యాలు లాక్కొని మమ్మల్ని తరుముతున్నా, నాయకులు గెలుపు మనదేనని ఎలుగెత్తి చాటుతున్నారు. ఆ విజయసూచనలు లేకనూపోలేదు!

ఇలాంటి ఆలోచనలతో తుపాకీ బరువును కూడా మర్చిపోయి, పూర్తిగా గుళ్ళతో నింపబడ్డదాన్ని భుజాన వేసుకుని మా డేరాలో నుంచున్నాను. ఇంతలో ఎక్కడ్నుంచి వచ్చాయో మమ్మల్ని పిల్చుకుపోవటానికి వచ్చిన యమదూతల్లాగు విమానాలు వచ్చాయి. మొదట మావేననుకున్నాం కానీ క్రిందనుంచి విమాన విధ్వంసక శతఘ్నులు చుట్టుపట్లనున్న కొండలు అరుస్తున్నాయా అన్నట్లు దద్దరిల్లిపోవటంతో అవి శత్రువులవని తెలుసుకోవడమూ పైనుంచి మా చుట్టుప్రక్కల బాంబులవర్షం కురవటమూ ఒకేమారు జరిగాయి.

★

నేనూ చచ్చాను అందరితో బాటూను. పదిమందితోటి చావు పెళ్ళితో సమానంట! మూల కూర్చుని ఎన్నైనా చెప్పొచ్చు పోచికోలు కబుర్లు, పదిమందితోటీ కలిసి చస్తుంటే తెలుస్తుంది.

చచ్చాక ఏమవుతానా అని ఇక ఆలోచించక్కర్లేదు చావనే చచ్చాంగా మరి. చాలాసేపు డాక్టర్ కోసం ఎదురుచూసే రోగిలా ఎదురుచూడక్కర్లేకుండానే వచ్చారు యమదూతలు. నేను దేవదూతలుకూడా వస్తారనీ అజామిళుడ్ని కనుక "మేం తీసుకుపోతామంటే మేం తీసుకుపోతా" మని కొట్టుకున్నట్టు నా విషయంలోనూ కీచులాడుకుంటారనీ అనుకున్నాను మా యుద్ధం ధర్మమా అధర్మమా అనేదేదీ తేల్లేదు కనుక. కానీ అలాంటిదేమీ జరుగకపోగా నా ప్రక్కనే మా డేరాలోనే వుండే, పీరూమియా, ఇస్రాయేలుల కోసం కూడా వారివారి దేవుళ్లు వేరువేరు దూతల్ని పంపలేదు. జాతి, మత, కుల, లింగాల, భేదం లేకుండా నేరస్తుల్ని మన పోలీసు లెలా లాక్కుపోతారో అలాగే అందర్నీ లుంగచుట్టి ఒకే చాపచుట్టులో మోసుకుపోతున్నారీ యమదూతలూను!

సరే గమ్యస్థానంలో ఎవరి యముళ్ళకి వాళ్లని వప్పచెబ్తారు కాబోలనుకున్నాను కానీ అటువంటిదీ ఏమీ జరుగలేదు. అందరం ఒకే యముడియెదుట నిలబెట్టబడ్డాం. ఇక నేం అవుని నరుక్కు తిన్న పాపానికి వీళ్ళిద్దరికీ నరకబాధలు తప్పవుతే! అనుకున్నాను.

"ఎక్కడ్నుంచి వచ్చారు?" యముడు ప్రశ్నించాడు. చిత్రగుప్తుడు చిట్టాలు తిరగవేస్తున్నాడు. చిత్రం-మా అందరి పేర్లూవున్న కాగితాన్ని చిత్రగుప్తుడు చూడ్డం అతని భుజాలమీన్నించి చూసి నేను కనిపెట్టాను. ఆఖరికి ఇస్రాయేలు పేరు

.... వల్లూరి గోపాలకృష్ణ ....

**14వ**
**జనవరి నుంచి**



**వైజయంతీవారి**

# వింధ్యరాణి

స్టార్ టాకీస్....మద్రాసు

మరియు

| | | |
|---|---|---|
| బెజవాడ | ఏలూరు | రాజమండ్రి |
| కాకినాడ | విశాఖపట్నం | మచిలీపట్నం |
| గుంటూరు | తెనాలి | నెల్లూరు |
| బళ్లారి | కర్నూలు | |
| కోయంబత్తూరు | త్రిచీ | సేలం |
| కాంజీవరం | తిన్నెవెల్లి | కొచ్చిన్ |



**డి.వి. సుబ్బారావు...పుష్పవల్లి**
**నటించినది**

**డైరెక్షన్**
**సి. పుల్లయ్య**

**జెమిని**
**స్టూడియోస్‌లో**
**తయారయినది**

**జెమిని రిలీజ్**

ఆంధ్ర, రాయలసీమ & నిజాము సంస్థానములకు సోల్ డిస్ట్రిబ్యూటర్స్:

చమ్రియా టాకీ డిస్ట్రిబ్యూటర్స్, బెజవాడ.

మియాగాళ్ళ పేర్లన్నా వేరువేరు భాషల్లో వుంటాయనుకున్నాను. ఊహూ. ఎఱ్ఱ, పచ్చ, నల్ల, తెల్ల, గోధుమ, అన్నివర్ణాలవారివీ—క్రైస్తవ, ముస్లిం, హిందూమతాలవారివీ ఒకే కాగితంమీద రక్తాక్షరాల్లో మిలమిలా మెరుస్తున్నాయి. అన్నింటికంటే ఆశ్చర్యం పేర్లన్నీ తెలుగులో వున్నాయి.

"పీరూమియా చూశావా యముడంటే ఎవరోను—మావాడు, తెలుగువాడు" అన్నాడు పీరూమియా ఆత్మతో.

యముడు నావంక గుడ్లురిమాడు. చిత్రగుప్తుడ్నడిగాడు నన్నుగురించి.

"వీడాండి—అమ్మో గడుగ్గాయి. ఎంతోమందిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసంచేశాడు. చదువుకునే రోజుల్నించీకూడా వీడు దేవుడంటే భయమూ భక్తీ లేకుండా పెరిగాడు. కన్యాశుల్కం నాటకంలో గిరీశంవేషం వేసేవాడు! ఆ పాత్ర వీడి జీవితాదర్శంట! వద్దంటున్నకొద్దీ ఈ యుద్ధంలో చేరి, చచ్చి యిప్పుడు వీడిమీద ఆధారపడివున్న ముసలి జననికి తీరని దుఃఖం తెచ్చాడు." చిత్రగుప్తుడు ఓ చెబుతున్నాడు, చాడీలుచెప్పే కుర్రవాడిలా.


"నువ్వుచేసిన పాపాలు క్షమించరానివి" యముడు అన్నాడు నాతో.

"పునర్జన్మ సృష్టించి నేను మోసంచేసిన ఆడపిల్లలనందర్నీ పెళ్ళిచేసుకోటమే విధిస్తాడో లేక నన్నే అనేక జన్మల్లో ఆడపిల్లగా చేసి నేను మోసంచేసిన వాళ్ళందరికీ మొగజన్మలు కల్పించి వాళ్ళందరిచేతా కలిసి ఒకేసారిగాని లేక వంతుల ప్రకారం జన్మకొకరిచొప్పునగానీ మోసం చేయింపిస్తాడో" అని ఆలోచిస్తూ నిదానంగా నుంచున్నాను.

"మాట్లాడవేం, నువ్వీపాపాలెందుకు చేశావు?" యముడు గర్జించాడు.

"నాకు తెలీదు" మొండిగా సమాధానమిచ్చాను

"ఏమిటీ మూఢసమాధానం అడిగిందానికి సరిగా సమాధానమివ్వకపోతే—" ఇంక తిరగళ్లలో విసిరిస్తాననో, సలసలా కాగే నూనెలో వేసి వేయించి పుష్పాకారం జల్లుతాననో, ఏదో శిక్షనబోయాడు. కానీ పాపం ఎందుచేతో అనలేదు



"ఆర్యా, మీ కాలం అమూల్యమైందనీ—నా వొక్కడితోనే మీరివాళిల్లా గడిపేస్తే తక్కినవాళ్లనెలా విచారించగలరనీ తలచి అలా ఒక్కమాటలో నాకు తెలీదనేసాను. కానీ ధర్మశాస్త్రరీత్యా నేను చేసిన పనులకి నేను కాను కర్తని. నేనూరికే నిమిత్తమాత్రుణ్ణే. పుట్టింది మొదలు చచ్చేంతవరకూ నేను చేసిన పనులు దైవాజ్ఞానుసారంగా చేసున్నప్పుడు చచ్చాక నన్ను నువ్వెందుకు చేశావంటంలో అర్థమేమిటి చెప్పండి?

"వీడుత్త దుర్మార్గుడండి. వీడంత కుళ్ళు మనస్సు వాడు మరోడు లేడు. తన స్వలాభంకోసం వీడు శాస్త్రాల్నీ, ధర్మాల్నీ కూడా వాడి యిష్టం వచ్చిన అర్థాలు కల్పించి చెప్పాడు." చిత్రగుప్తుడు తన వాదనని బలపర్చుకోడానికి చెప్పిందే చెబుతున్నాడు. ఓరి వీళ్ళతస్సాదియ్యా ఒక్క మనిషిని విచారించటానికే ఇంతింత సేపు తీసుకుంటున్నారు, ప్రపంచంలో చచ్చే ఇంతమందిని ఒకే రోజున ఎలా విచారించగలరూ? బహుశా వీళ్ళు కూడా వాయిదాలు వేస్తారేమో! అని యేమేమో ఆలోచించుకుంటున్నాను. అంతా అగమ్యగోచరంగా వుంది. యముడింకా ఏమేమి అడుగుతాడో అని ఆతడి ఆసనంకేసి చూచాను. ఆశ్చర్యం అతనక్కడ లేడు. ఇంతదాకా యేమేమో చాడీలు చెప్పిన చిత్రగుప్తుడూ లేడు. నా ప్రక్క జీవాలూ లేవు, భటులూ లేరు. నేనే—నేనొక్కడ్నే ఆ అనంతాకాశంలో—ఒక దివ్యవాణి రింగురింగుమని మ్రోగుతోంది "భయపడ్డావేం. నువ్వు వాదించేవాడివిగా బ్రతికున్నప్పుడు "దేవుడంటే వొక వస్తువు కాదు. అతడికి కొన్ని పనులు ఇష్టాలూ మరికొన్ని అయిష్టాలూ అని లేవు! ఇన్ని మతాలూ, వేరువేరు మతాలవారికి వేరువేరు పాపాలూ పుణ్యాలూ దేవుడు సృష్టించినవి కావు. మనుష్యులే—కొందరు తమ మేలుకి కొందరు ఏమీ తోచకా, కలపించుకున్నవీ పాపాలూ పుణ్యాలూను. ఇవే నిజంగా దేవుడు కల్పించినవే ఐతే ఒక మతంలోని పాపాలు మరో మతంలోని పుణ్యాలు కావా? అన్నంలేక చచ్చే మనుష్యుల్ని పోషించి చీమల బొరియల్లో దాచివుంచిన బియ్యపు నూకా, పంచదారా కలిపిపోస్తే దేవుడు సంతోషించి స్వర్గంలో కూర్చోపెడ్తాడా? నిండు బాలెంతను, మరో మతానికి చెందిందన్న దాని మీద చీల్చి క్రూరంగా ఏర్పడని శిశువును

— మార్గదర్శి —



"ఏమండీ, మూర్ మార్కెట్ కి దారి కాస్త చెప్తారా?..."

"మూర్ మార్కెట్ ఏల, నీకు ఏమి సరుకు అవుసరపడి ఉండాదా? మంచి సరుకు, బహు నాణ్యమైన సరుకు, బ్లాకు మార్కెట్టులో నీకు ఏర్పాటు సేద్దును, మంచి సరుకు యిప్పిస్తును, నాతో రావా!"

---

బల్లేనికి గుచ్చి గాలిలోకి ఎగురవేస్తే మన మతం దేవుడు మన్నిస్తాడా? కిలకిలా నవ్వుతూ రోడ్డు మీద ఆడుకుంటూన్న అమాయిక పాపడ్ని, వీడు ఫలాని మతానికి చెందినవాడు అనే రోషంతో ముక్కముక్కలు చేసి ఆపైడి మతంవారిచేత ఆ మాంసం తినిపిస్తే దేవుడు స్వర్గంలో తన ప్రక్కన కూర్చోపెట్టుకుంటాడా? ఎదుటివాడు నాశనం కావలని నీవు దేవుడికి మొక్కు రూపంగా చెల్లించేదానికన్నా నీ యెదుటివాడే నీకన్నా ఎక్కువ మొక్కు చెల్లిస్తానని తన దేవుడ్ని ప్రార్థిస్తే నీ గతేం కావాలో కల్లోనన్నా ఆలోచించావా?" అని. అవన్నీ అక్షరాల నిజం అని చచ్చాక యిప్పుడన్నా తెలుసుకోలేకేం." ఎక్కడిదా ఈ వాణి అని నలిదిక్కులా పరికించాను. ఊహూ. కళ్ళు మిరుమిట్లుగొల్పే ఆ వెలుగులో కళ్ళు మసకలు కమ్మి కాంతిచీకట్లు ఏర్పడటం తప్ప మరేమీ కన్పించటం లేదు. అంతా అగమ్యగోచరంగా వుంది.

... ... ...

"అబ్బ ఎంత మొద్దు నిద్ర. సూర్యుడు నడినెత్తికి వచ్చినా పడకే" అని లక్ష్మి గలంతు చేస్తూ లేపుతోంది నిద్రమంచి. సూర్యుడి లేత కిరణాలు కిటికీగుండా మొహంమీద పడి దిగ్భ్రమ కలిగిస్తున్నాయి.